తేది: 29-04-2026:

ఉ॥ 8-00 గం॥లకు యాగశాలలో నిత్యారాధనము, మూలమంత్ర హవన పారాయణాదులు.

ఉ॥ 9-00 గం॥లకు మహాపూర్ణాహుతి

ఉ॥ 10-00 గం॥లనుండి శ్రీ వారికి అష్టోత్తరశత (108) కలశాభిషేకము

ఉ॥ 11-00 గం॥లకు అవబృధస్నానము (చక్రస్నానము)

మ॥ 2 గం॥ లకు నివేదన, తీర్థప్రసాదగోష్ఠి , ఉత్సవ పరిసమాప్తి.

నివేదకులు:

సైరెడ్డి శ్రీమతి సరిత, సైరెడ్డి శ్రీమాన్ రాంరెడ్డి గారి దంపతులు.

పూజలో పాల్గొనదలచినవారు ఆలయ ప్రధాన అర్చకులను సంప్రదించగలరు.

డి. వంశీకృష్ణమాచార్యులు - 9100009007 ఆలయ ముఖ్య అర్చకులు


ఎ. భాస్కరాచార్యులు - 9032620511

యస్.యం.ఆర్ బిల్డర్, కే. రవీందర్ రావు - 9676007788

బ్రహ్మోత్సవకైంకర్యములు:

పూర్తి కైంకర్యము	5116
పుష్ప కైంకర్యము	1500
ప్రసాద కైంకర్యము	1500
కళ్యాణోత్సవము	2000
అభిషేకము	2000
రుత్విక్ సంభావన	2000

జై శ్రీమన్నారాయణ

శ్రీమతే రామానుజాయ నమ:  శ్రీమతే నారాయణాయ నమ:

శ్రీమన్నారాయణ రామానుజ యతిభ్యో నమ:

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి

మంగళాశాసనములతో

యస్.యం.ఆర్. వినయ్ ఐకానియా లో వేంచేసియున్న

శ్రీపద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము

ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వానము

1st ANNUAL BRAHMMOSTAVAM





తేది: 26-04-2026 ఆదివారం నుండి
తేది: 29-04-2026 బుధవారం వరకు

శ్రీపద్మావతి గోదాదేవి సమేత
శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము

యస్.యం.ఆర్. వినయ్ ఐకానియా, మసీద్‌బండ, హైదరాబాద్.

Sri Padmavathi, Godadevi Sametha
Sri Venkateshwara Swamy Devasthanamu

SMR Vinay Iconia, Maseedbanda, Hyderabad

భగవత్ బంధువుల్లారా !

అపారా కారుణ్య సౌశీల్య గుణ సంపన్నుడు సమస్త కళ్యాణ గుణకారడైన
శ్రీపతి జీవలోక సంరక్షణార్థం తన స్వరూపమును పర-వ్యూహ విభవ అంతర్యామి
అర్చావతారములుగా విభజించి వారి వారి స్వరూప స్వభావములకు అనుగుణముగా
అందించియున్నాడు.
పర-వ్యూహ-విభవ అంతర్యామి స్వరూపములు మనకు అందుబాటులో లేనివి.
అందుకే స్వామి మనయందు వాత్సల్యముతో తన స్వరూపమును
అర్చావతారముగా అందించి యున్నాడు.
అర్చామూర్తి అత్యంత సౌలభ్యముతో కూడుకొని మనకు అత్యంత సన్నిహితమైనది.
అట్టి మూర్తి ద్వారా మనకు కావలసిన ధర్మ-అర్థ-కామ-మోక్షములు, ధన-కనక-వస్తు-వాహనములు-
భగవద్దాగవచార్య కైకర్యాభివృద్ధి మొదలగు సమస్త పురుషార్థములను ఈ
కలియుగములో సులభముగా పొందవచ్చును.
అందుకే కృపామాత్ర ప్రసన్నాచార్యులైన శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యులు, జగదాచార్యులు,
యావత్పంచసంపుజ్య చరణులు, అస్మదాచార్యులు
శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి
వారి మంగళా శాసనములతో
విశ్వశాంతి కొరకు యస్.యం.ఆర్. వినయ్ ఐకానియా లో వేంచేసియున్న
శ్రీపద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మూర్తులను ప్రతిష్టించి,
మనకు ఆరాధ్య సౌలభ్యంగా అందించి యున్నారు.

శ్రీపద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వానము

తేది: 26-04-2026 ఆదివారం నుడి తేది: 29-04-2026 బుధవారం వరకు
శ్రీమాన్ శ్రీ మరింగంటి శ్రీహర్షాచార్యులు యజ్ఞాచార్యులగా ఉండి
అత్యంత వైభవముగా నిర్వహించుటకై
శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామి వారు ఆదేశించియున్నారు
కావున భక్తులెల్లరు ఈ కార్యక్రమంలో పాల్గొని భగవత్ భాగవత
ఆచార్య కృపకు పాత్రులు కాగలరనీ కోరుచున్నాము.

కార్యక్రమ వివరములు:

తేది: 26-04-2026 నుండి తేది: 29-04-2026 వరకు ప్రతి నిత్యం
ఉ॥ గం॥ 6-00 నుండి 7-30 వరకు సుప్రభాత సేవ, నిత్య ఆరాధన, తిరుప్పావై
సేవాకాలము, బాలభోగ నివేదన మరియు తీర్థప్రసాదగోష్ఠి
ఉ॥ గం॥ 8-00 నుండి 12-30 వరకు మరియు సా॥ 5-30 నుండి 8-30 వరకు
ద్వారతోరణ ధ్వజ కుంభ ఆరాధన, వేద-ఇతిహస-పురాణ-స్తోత్ర-దివ్యప్రబంధాది పారాయణాదులు.

బ్రహ్మోత్సవ విశేష కార్యక్రమములు

తేది: 26-04-2026 ఆదివారం ఉ॥ 9 గం॥ లకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులు
స్నపనతిరుమంజనము (నవకలశాభిషేకము)
సా॥ 6 గం॥ల నుండి శ్రీవిష్ణుసహస్రనామస్తోత్ర పారాయణము, మంగళవాద్య వేదస్వస్తివాచనముల ద్వారా
యాగశాల ప్రవేశము, శ్రీవిష్వక్సేనారాధనము, పుణ్యాహవాచనము, మృత్సంగ్రహణము,
అంకురార్పణ, నివేదన, తీర్థప్రసాదగోష్ఠి.

తేది: 27-04-2026: ఉ॥ 9 గం॥లకు అగ్ని ప్రతిష్ఠ యాగశాలలో ద్వారతోరణ ధ్వజకుంభ ఆరాధన,
చతుస్థానార్చన, అగ్ని ప్రతిష్ఠ మూలమంత్ర హవన పారాయణాదులు.
ఇష్టకామ్యార్థమునకై శ్రీసుదర్శనఇష్టి, పుర్ణాహుతి, నివేదన, తీర్థప్రసాదగోష్ఠి.
సా॥ 5-30 గం॥ల నుండి యాగశాలలో నిత్యారాధన, చతుస్థానార్చన,
మూలమంత్ర హవన పారాయణాదులు
శ్రీపద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఎదుర్కోలు ఉత్సవము,
సంతాన ప్రాప్తికై వైనతేయఇష్టి, పుర్ణాహుతి, నివేదన, తీర్థప్రసాదగోష్ఠి.

తేది: 28-04-2026: ఉ॥ 8-00 గం॥లకు యాగశాలలో నిత్యారాధనము, మూలమంత్ర హవన
పారాయణాదులు. సుందర సుపరిమళ వేదికపై
శ్రీపద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సము
అత్యంత వైభవంగా నిర్వహించబడును. నివేదన, తీర్థప్రసాదగోష్ఠి, అన్నప్రసాద వితరణ.
సా॥5-30 లకు యాగశాలలో నిత్యారాధనము, మూలమంత్ర హవన పారాయణాదులు.
రా॥ 7-00 గం॥లనుండి శ్రీపద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి
గరుడ వాహన సేవ, నివేదన, తీర్థప్రసాదగోష్ఠి.